# పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తా: మేయర్ మూడ్ గణేష్



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ సుజాతనగర్ సబ్ డివిజన్ కి సంబందించిన పారిశుధ్య కార్మికులు మేయర్ మూడ్ గణేష్ ని ఆయన నివాసంలో కలిసి పంచాయతీ జీతాల నుండి కార్పొరేషన్ జీతాలు అయ్యేలా కృషి చేసినందుకు మేయర్ ని కోరారు. మంగళవారం తొలుత మేయర్ గణేషుని ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల వల్లనే కార్పొరేషన్ పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించడం మా ప్రధమ బాధ్యత అని వివరించారు. కార్మికుల సంక్షేమం కోసం పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఎల్లపుడు కార్మికులకు అందుబాటులో ఉంటూ కార్మికులలో ఒకడిగా ఉంటానని అన్నారు.

# ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల

## 40 సంవత్సరాల రాజకీయంలో మచ్చలేని నాయకుడు తుమ్మల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని







కొత్తగూడెం (తెలంగాణ వాణి)

ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధిలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని.. కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం కమ్మ సేవా సంఘంలో కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు అధ్యక్షతన మంత్రి తుమ్మల 40ఏళ్లు రాజకీయ ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఆత్మీయ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధిలో మంత్రి తుమ్మల అగ్రగామి నిలిచారని గుర్తుచేశారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే అవినీతి రహిత ఆదర్శ నేతగా చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తారు గానీ.. గెలిచిన తరువాత ఏ పార్టీ నాయకుడికి అయిన ఏ పనినైనా చేసి పెడతారని తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా నేను గెలుపొందిన ప్రతిసారీ ఆయన సహకారం మార్చిపోలేనిదని, వామపక్షాలతో పొత్తు ధర్మానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన నేత తుమ్మల అని, కమ్యూనిస్టులే నైతిక బలమంటూ అభివృద్ధికి సహకరించారని పేర్కొన్నారు. నలుగురు ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్ను ఎమ్మెల్యే కూనంనేని అభిమానులతో కలిసి కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగసీతారాములు, మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా టీడీపీ అధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు, న్యాయవాది మల్లెల రవిచంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి జనర్దన్ రెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, టీపీసీస్ జనరల్ సెక్రెటరీ మోత్కూరి ధర్మారావు, నలంద విద్యాసంస్థల అధినేత ఎం.వి చౌదరి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, జేబీ శౌరీ, మాచవరపు కోటేకేక్ కట్చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని శ్వరరావు, వాసిరెడ్డి మురళి, ప్రసాద్, సర్పంచ్ శాంతిశ్రీ, జీవికె మనోహర్, గౌస్ మొహీనుద్దీన్, లగడపాటి రమేష్, కృష్ణయ్య, కుమార్, మాజీ జడ్పీచైర్పర్సన్ కవిత, జేబీపీ నాయకుడు యెర్రా కామేష్ పాల్గొన్నారు.

### దమ్మపేటలో వేడుకలు

దమ్మపేట: వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీ యాలలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దమ్మపేట మసీదు కమిటి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్ర మసీదు వద్ద వే డుకలు నిర్వహించారు. ఈసంర్భంగా ముస్లిం సోదరలు ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొయ్యల అచ్యు తరావు కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో కొయ్యల అచ్యు తరావు, మాజీ జడ్పీటీసి పైడి వెంకటేశ్వరరావు, కేవి సత్యనారాయణ, మ జీద్ కమిటి అధ్యక్షుడు షబ్బీర్, మైనారిటీ నాయకులు ఎండీ వలీపాషా, దస్తగిరి, షేక్ అబ్దుల్స్, ఇమ్రాన్, మహ్మద్ సలార్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల సమాహారం హనుమాన్ జయంతి

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నప్రసాద వితరణ గొప్ప సేవా కార్యక్రమం

## సకల జనులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలుఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





కొత్తగూడెం (తెలంగాణ వాణి)

హనుమాన్ జయంతి పర్వదినం భక్తిశ్రద్ధల సమాహారమని, ఆధ్యాత్మికతతో పాటు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యత పెరగాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో హనుమంతుడు ధైర్యానికి, నిస్వార్థ భక్తికి నిలువుటద్దమని కొనియాడారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసినప్పుడే ధర్మ రక్షణ సాధ్యమవుతుందని, ఆ దిశగా ఆలయ కమిటీలు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను ఆయన ప్రారంభించి, నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు దేవాలయ కమిటీలు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు మొహమ్మద్ యూసుఫ్, బోయిన విజయ్కుమార్ పాల్గొన్నారు.

# నీట్-2026 పేపర్ లీకేజీ విద్యార్థుల భవిష్యత్తుపై దాడి

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎన్టీఏ ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ దాదా



కొత్తగూడెం (తెలంగాణ వాణి)

దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ -2026 పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని , ఆందోళనకరమైనదని అఖిల భారత యువజన సమాఖ్య భద్రాద్రికొత్తగూడెం జిల్లా సమితి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం శేషగిరి భావాన్లో ఏఐవైఎఫ్ ముఖ్యకార్యకర్త సమావేశనికి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే,ఖయ్యుమ్ అధ్యక్షణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా పాల్గొని మాట్లాడుతూ రాజస్థాన్లోని నుంచి ఈ లీక్ నెట్వర్క్ బయట పడినట్లు సమాచారంవచ్చిందని,వాట్సాప్ , టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత అసలు ప్రశ్నాపత్రంతో వాటి లో 100కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు.దేశంలో ఇప్పటికే నిరుద్యోగం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత దాడి అని అన్నారు. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులురాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ సంబంధాల ఆధారంగా కొందరికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు . ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా మాఫియా కుట్ర అని అన్నారు. నీట్ -2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణ లో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లీకేజీకి పాల్పడిన మాఫియా, అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీఏ లో జరుగుతున్న అవినీతి, నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షాళన చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధిం చాలని, దేశ విద్యార్థులు,యువత భవిష్యత్తుతో చెలగాట మాడుతున్న పాలకుల వైఖరిని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తోం దన్నారు . విద్యను వ్యాపారంగా మార్చి, పరీక్షలను అవినీతి కేంద్రాలుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి-యువ జన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో, మజ్జిగ రణధీర్, రసూల్, కోచెర్ల రాకేష్,జావీద్, యాకుబ్, అజయ్, కొయ్యడ రవి,శివ,విజయ్ కాంత్,చిన్ను, ఆశ్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిహెచ్ఎంసి అధికారుల మద్దతుతో అసోసియేషన్

## జీతాలు జిహెచ్ఎంసిలో... మద్దతు బిల్డర్స్ అసోసియేషన్లో జిహెచ్ఎంసి కి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్న బిల్డర్స్ ప్రశ్నిస్తే బెదిరింపులు కేసులు లేదా రిమాండ్ కు తరలింపు

సికింద్రాబాద్ (తెలంగాణ వాణి) మే 13:

సికింద్రాబాద్ సర్కిల్ సీతాఫల్మండి లో భారీ అక్రమ నిర్మాణాల జోరు బిల్డర్ అసోసియేషన్లకు మద్దతుగా జిహెచ్ఎంసి అధికారులా మద్దతు దీంతో పదుల సంఖ్యలో ఇరుకైన గల్లీలలో అనుమతులకు మించి కనీస నిబంధనలు పాటించకుండా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. పత్రికలలో కథనాలు వచ్చిన జిహెచ్ఎంసి కి ఫిర్యాదులు ఇచ్చిన అధికారులు సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ కి పూర్తి మద్దతు పలుకుతూ పూర్తిస్థాయిలో ఎలాంటి మొహమాటం లేకుండా విధులు పక్కనపెట్టి బిల్డర్స్ అసోసియేషన్ కి మద్దతు ఇవ్వడం ప్రజలలో తీవ్ర అసంతృప్తికి గురిచేస్తుంది. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఆక్రమంగా కేసులు పెట్టి పోలీసు శాఖ సహకారంతో వారిని రిమాండ్లకు పంపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి అయినా ఇవేవీ పట్టనట్టు అధికారులు వ్యవహరించే తీరు సికింద్రాబాద్ సర్కిల్లో చర్చనీయాంశంగా మారింది.

### డబ్బు కొట్టు ఎన్ని అంతస్తులైనా కట్టు

సెక్షన్ ఆఫీసర్ చైన్ మెన్ లకి మామూళ్లు ఇస్తే ఎన్ని అంతస్తులైన కట్టుకోవచ్చనే ధైర్యం బిల్డర్లకు ఎక్కడి నుంచి వస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన స్పందన లేకపోవడం వెనుక పెద్ద స్థాయి అవినీతి ఉందన్న అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. ఏసీపీ, డిప్యూటీ కమిషనర్ మౌనం వెనుక వాటాల వ్యవహారమా.? సీతాఫల్మండిలో భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఉన్నతాధికారుల పాత్రపైనా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ ఆఫీసర్ చైన్ మెన్ స్థాయిలో ఇంత భారీ అక్రమాలు జరిగితే ఉన్నతా ధికారులకు తెలియకుండా ఎలా ఉంటుంది.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏసీపీ, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులకు కూడా వాటాలు అందుతున్నాయా.? అందుకే చర్యలు తీసు కోవడం లేదా.? అక్రమ నిర్మాణాలపై మీడియా కథనాలు వస్తున్నా ఫిర్యాదులు అందుతున్నా క్షేత్ర స్థాయిలో అధికారులు వెళ్లి పరిశీలించకపోవడం వెనుక కారణాలేంటి? అని అనేక అనుమానాలకు తావిస్తోంది. అక్రమ సెల్లార్లు, అక్రమ అంతస్తులు, అక్రమంగా రెండు మూడు ఫ్లోర్స్ నిర్మించడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది.?ఇరుకైన గల్లీలు, పార్కింగ్ సౌకర్యం లేకుండా ఫైర్ సేఫ్టీ లేకుండా నిర్మిస్తున్న అత్యంత భారీ భవనాలు భవిష్యత్తులో పెను ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అక్రమ సెల్లార్లలో గోదాములు నిర్వహిస్తే అగ్నిప్రమాదాల సమయంలో ఫైర్ ఇంజన్లు కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి, ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరిగిన అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ ప్రాంతం అక్రమ నిర్మాణాల కేంద్రంగా మారిపోతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సింగరేణి భవన్లో గుర్తింపు సంఘం ఎఐటియుసితో యాజమాన్యం చర్చలు

## సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

## నెల రోజుల లోపు మెడికల్ బోర్డు సమావేశం జరిపేందుకు నిర్ణయం

కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

హైదరాబాద్ సింగరేణి భవన్లో గుర్తింపు సంఘం ఎఐటియుసి సింగరేణి నాయకులతో డైరెక్టర్-పా గౌతమ్ పొట్రు, ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఈ సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు కార్మికులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.మెడికల్ బోర్డును ఒక నెలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా సొంత ఇంటి పథకంపై వచ్చే స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించి అమలు విధానాలు ఖరారు చేస్తామని తెలిపారు.పెర్క్స్ పై ట్యాక్స్ సమస్యను వచ్చే స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించి అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేసిన వెంటనే క్వార్టర్ వెకేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తామని వివరించారు.,అదేవిధంగా



పెండింగ్లో ఉన్న 337 మందికి పైగా డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.గనులపై డిపెండెంట్ ఉద్యోగాల దరఖాస్తులను కేసు వారీగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.అరోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లిన కార్మికుల వైద్య బిల్లులను పరిష్కరిస్తామని తెలిపారు.మూడు సంవత్సరాల నిబంధనకు సంబంధం లేకుండా ఖాళీలు ఉన్నచోట వెంటనే ట్రాన్స్ఫర్లు చేస్తామని తెలిపారు.మారుపేర్ల సమస్య ప్రభుత్వ స్థాయిలో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు.అండర్గ్రౌండ్ అలవెన్స్ కట్టింగ్ సమస్యను పరిష్కరిస్తామని,డిస్మిస్ అయిన ఇతర కార్మికుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఆసుపత్రుల్లో ఆధార్ వివరాలు మారిన వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా చికిత్సఅందిస్తామన్నారు.ఓవర్మన్లకు పెండింగ్ ప్రమోషన్లు మంజూరు చేస్తామని,అన్ఫిట్ అయిన మైనింగ్, ట్రేడ్స్మెన్ కార్మికులకు తగిన సూటబుల్ ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొంది. అదేవిధంగా రిటైర్డ్ కార్మికులకు నిలిపివేసిన లాభాల వాటా, దీపావళి బోనస్ పి ఎల్ ఆర్ చెల్లించేందుకు అంగీకరించారు.గోల్డెన్ హ్యాండ్షేక్ లేదా వి.ఆర్.ఎస్ లాంటివి అమలు చేయబోమని డైరెక్టర్ స్పష్టం చేశారు.కాంట్రాక్టు కార్మికులు జనరల్ సమ్మెలో పాల్గొన్న వాళ్లకి పీనల్ వెజ్ కట్టింగ్ నిలిపివేస్తామన్నారు.అదనంగా, మిగిలిన కీలక సమస్యలను త్వరలో సీఎండీ, డైరెక్టర్-పా స్థాయిలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించి పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం గుర్తింపు సంఘం ఎఐటియుసి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు తెలిపారు..ఈ డైరెక్టర్ పా తో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ , అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉపా ప్రధాన కార్యదర్శి సారయ్య, అధికారులు జిఎం పర్సనల్ కవిత నాయుడు,డిజిఎం పర్సనల్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.